## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### బాలయ్యను కోరిన బాధితులు

హిందూపురం మే 5 ప్రభాతవార్త


బాలయ్య కు ఫిర్యాదు చేస్తున్న బాధితులు


ఎమ్మెల్యే నివాసం వద్ద హిందూ సంఘాల ప్రతినిధులు

స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల కిందట నారాయణ స్కూలు సమీపంలో తల్లి, కొడుకు పై అల్లరి మూకలు దాడి చేసిన క్రమంలో కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను బాధితులు కలిసి విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం బాధితులు తల్లి నేసే ఉమాదేవి, ఆమె భర్త మోహన్, కొడుకు తరుణ్ తేజ్ తోపాటు హిందూ సంఘాల నాయకులు వచ్చారు. జరిగిన ఉదంతాన్ని ఎమ్మెల్యేకు కలిసి విన్నవించగా తప్పకుండా దోషులపై చర్యలు తీసుకునేలా పోలీసులతో తాను మాట్లాడతానని బాలయ్య హామీఇచ్చినట్లుతెలిసింది. ఈ కార్యక్రమంలో నాయకులు సురువురామాంజనేయులు, చారుకీర్తి, ఏకశిలా ఆంజనేయస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షులు నారాయణస్వామి, వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాగా దాడి ఘటనపై డిఎస్పి మహేష్ మాట్లాడుతూ ప్రధాన నిందితుడిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

## విద్యారంగం సంక్షోభంలో పడింది


తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు.

హిందూపురం టౌన్ మే 05 ప్రభాతవార్త

రాష్ట్రంలో కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగం సంక్షోభంలో పడిందని ఏపీటీఎఫ్ జోనల్ కార్యదర్శి అంజనమూర్తి అన్నారు. ఏపీటీఎఫ్ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అంజన మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ బడులు కనుమరుగు అయ్యేలా ప్రభుత్వాలు ప్రణాళికలు రచిస్తున్నాయని అన్నారు. గత ప్రభుత్వం జీవో నెంబర్ 117 తో గ్రామీణ విద్యారంగాన్ని విచ్చిన్నం చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తామని అజెండాతో ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా చేసుకుని గెలుపొందినప్పటికీ నేటి వరకు దీని ఊసే లేదు అసంబద్ధమైన విద్యారంగాన్ని మరింత అతలాకుతలం చేసి పాఠశాలల స్వరూపాలని రూపుమాపేందుకు కంకణం కట్టుకుందని అన్నారు. గురు రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగంతో చేపట్టిన చర్చలకు తీసుకున్న చర్యలకు సంబంధం లేకుండా పోయిందని ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపిన మేరకు 5+5+2 విధానాన్ని కొనసాగించాలని లేదంటే మార్పు జరిగేంత వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని హెచ్చరించారు. రవి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రభుత్వ విద్యారంగా విధానాలు మారడం లేదని అన్నారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు చేయాలని ఆలస్యమైన పరిస్థితులలో 30 శాతం మధ్యంతర భృతి విడుదల చేయాలని బకాయి పడ్డ మూడు డి.ఏ.లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు సమాంతర బోధనా మాధ్యమాన్ని పునరుద్ధరించాలని ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని పాఠశాల పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 9వ తేదీ ధర్నా కార్యక్రమం 14వ తేదీన రాష్ట్ర రాజధాని అన్ని ధర్నా కార్యక్రమం దశల వారిగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వర్ణ వాసవి కి ప్రత్యేక పూజలు

హిందూపురం మే 5 ప్రభాతవార్త


పూజల్లో పాల్గొన్న వైసీపీ నేత కొండూరు వేణు

పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన స్వర్ణ వాసవి మాత విగ్రహాన్ని వైసీపీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జేపీకె రాము, శ్రీకాంత్ తదితరులు సన్మానించారు.

## శ్రీసాయినాథుని దేవస్థానంలో అన్నదానం

గుత్తి, మే 5 ప్రభాతవార్త



పట్టణంలోని చర్చి రోడ్డులో ఉన్న శ్రీషిరిడిసాయి నాథుని దేవస్థానం 32 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా సాయినాథునికి మహా మంగళహారతి, ప్రత్యేక పూజలు అభిషేకాలు గావించారు. నారాయణ సేవ అనంతరం, భక్తాదులకు అన్నదానం చేశారు. సంధ్య హారతి, శేజ్ హారతి అనంతరం స్వామివారి గ్రామోత్సవము ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారి మూలవిరాట్టు ఉంచి ప్రదర్శన గావించారు. సాయి సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

గుత్తి, మే 5 ప్రభాతవార్త


ఉపాధ్యాయులు ధర్నా చేస్తున్న దృశ్యం

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏపీ టీఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డిఏలు రిలీజ్ చేయాలని, ఐ.ఆర్ ప్రకటించాలని, ప్రతి స్కూల్లో ఇద్దరు టీచరులను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ ఓబులేసు కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీచర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత


ఆర్థిక సహాయం అందజేస్తున్న రుషి టెక్నాలజీస్ సిబ్బంది

చిలమత్తూరు మే5, ప్రభాతవార్త

మండలంలోని టేకులోడు కు చెందిన రుషి టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ రెడ్డి తన కుమారుడు రిత్విక్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలోని సమర్ధనం దివ్యాంగుల సంస్థకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సహాయాన్ని సంస్థ సెంటర్ హెడ్ వెంకటేశ్వరకు అందజేశారు. దివ్యాంగ విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు నిర్వహించబడాయి. కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచి విద్యార్థులతో ఆనందంగా గడిపారు. బాలాజీ రెడ్డికి సంస్థ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రైనర్స్ నరసింహమూర్తి, కవిత, వెంకటరమణమ్మ, ఎర్రి స్వామి, రుషి టెక్నాలజీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లు - దరఖాస్తుల ఆహ్వానం

చిలమత్తూరు మే 5, ప్రభాతవార్త

202526 విద్యాసంవత్సరానికిగాను మండలంలోని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతికి 25 ఉచిత సీట్లు కేటాయించబడనున్నాయి. అనాథలు, హెచ్ఐవి బాధితులు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా బలహీన ఓసీలకు ఇది వర్తిస్తుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు మే 2 నుంచి 19 వరకు స్వీకరించబడతాయి. మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేయవచ్చు. అర్హులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాశాఖాధికారి పద్మప్రియ కోరారు.

## వైసీపీ జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రాళ్లపల్లి ఆదెప్ప

కంబదూరు, మే 05, ప్రభాతవార్త


రాళ్ళఅనంతపురం మాజీ సర్పంచ్ ఆదెప్ప

వైఎస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శిగా కంబదూరు మండలం రాళ్ల అనంతపురం మాజీ సర్పంచ్ ఆదెప్ప ఎంపికయ్యారు. ఈ మేరకు వైకాపా అధిష్టానం సోమవారం ఆయన పేరును ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామి రెడ్డి, సమన్వయకర్త తలారి రంగయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని ఆదెప్ప పేర్కొన్నారు. వైయస్సార్సీపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.

## కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ డివిజన్లో ఏడున్నర కోట్ల విద్యుత్ బకాయిలు

**- విద్యుత్తు బిల్లులో ముద్రించిన క్యూఆర్ కోడ్ ద్వారా సులభంగా చెల్లించే అవకాశం - వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి.**

కళ్యాణదుర్గం, మే 5 ప్రభాతవార్త :


కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ అధికారి రాజశేఖర్

కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ డివిజన్‌లోని కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల పరిధిలోని విద్యుత్ విని యోగదారులు, విద్యుత్ బిల్లులను సులభం గా, తేలికగా చెల్లించేందుకు వీలుగా ప్రతి విద్యుత్ బిల్లులోను క్యూఆర్ కోడ్ ముద్రిం చామని, దీని ద్వారా సెల్ ఫోన్ నుండి ఫోన్ పే ద్వారా క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి అత్యంత సులభంగా చెల్లించవచ్చని కళ్యాణదుర్గం డివిజనల్ ఇంజనీర్ రాజశేఖర్ తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ ను సద్వినియో గం చేసుకొని విద్యుత్ వినియోగదారులు అందరూ సకాలంలో విద్యుత్ బకాయిలు చెల్లించి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సోమవారం తనచాంబర్‌లో ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను ప్రతినెల క్రమం తప్పకుండా చెల్లించే వారికి మాత్రమే ఈ క్యూఆర్ కోడ్ పనిచేస్తుందని, బకాయిలు ఉంటే పనిచేయదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రతి వినియోగదారునికి ప్రతి నెల విద్యుత్ బిల్లులో కొత్త పిఆర్ కోడ్ ముద్రించి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ సంబంధిత నెలకు మాత్రమే పరిమితం అన్నారు. కళ్యాణదుర్గం విద్యుత్ శాఖ డివిజన్లో ఇప్పటివరకు రూ. 7.50 కోట్ల మేరకు విద్యుత్ బకాయిలు ఉన్నాయని, ఈ బకాయిలను త్వరితగతిన చెల్లించి నాణ్యమైన విద్యుత్ సరఫరాకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కన్నెపల్లి రోడ్డు వేయాలని సిపిఐ ధర్నా

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఐ నాయకులు నినాదాలు.**

**సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్**


ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, మే 5 ప్రభాతవార్త :

కళ్యాణదుర్గంకన్నెపల్లి రోడ్డు కంకర తేలి అధ్వా నంగా ఉందని, ఎన్నికల సమయం లో స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు ఇచ్చిన హామీ నేటి వరకు నెరవేరలేదని సిపిఐ తాలూకా కార్యదర్శి గోపాల్ పేర్కొన్నారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం ఎదుట బ్రహ్మసముద్రం మండల నాయకులు నాగరాజునాయక్ అధ్యక్షతన నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శిగోపాల్ నియోజకవర్గం సహాయ కార్యదర్శి నరసింహులు పట్టణ కార్యదర్శి ఓంకార్ మండల కార్యదర్శి ఆంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షులు హనుమంతుతో కలిసి శిబిరంలో మాట్లాడారు. కళ్యాణదుర్గంకన్నేపల్లి గత ఎనిమిది సంవత్సరాలుగా రోడ్డు వేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని, దీంతో ఎనిమిది గ్రామాల ప్రజలు సరైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గుంతలు లేని రోడ్లు నిర్మిస్తామని ఉపన్యాసాలు ఇస్తున్న నాయకులు, అధికారులకు కన్నేపల్లి రోడ్డు కనిపించలేదాని ఎద్దేవా చేశారు. ఫారెస్ట్ గుండా వెళ్లే రహదారిని నిర్లక్ష్యం చేయడం వల్ల అటవీప్రాంతంలో వన్యమృగాలు దాడులుచేసే ప్రమాదం ఉందన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందాకా కళ్యాణదు ర్గం నుండి కన్నెపల్లి వరకు రహదారి నిర్మిస్తామని చెప్పిన అమిలినేని సురేంద్రబాబు పట్టించుకున్న పాపనపోలేదని మండిపడ్డారు. తక్షణమే కన్నెపల్లి రోడ్డును త్వరగతినా నిర్మించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగభూషణ ఈరన్న బుడెన్ తిమ్మ రాయుడు సురేష్ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోండి...

డి.హీరేహాళ్, మే 05 ప్రభాతవార్త:


వేసవి విజ్ఞాన శిక్షణ అందిస్తున్న గ్రంథాలయ అధికారి

విద్యార్థులు అందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిని హెచ్.ఉషారాణి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాలను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదన్ విద్యార్థులకు మ్యాథమెటిక్స్ నేర్పించడం, టేబుల్స్ అడగడం మరియు పుస్తక పఠనం చేయించడం, గేమ్స్ ఆడించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## 16వ తేదీన వ్యవసాయ సహకార సంఘం సమావేశం

డి.హీరేహాళ్, మే 05 ప్రభాతవార్త:

డి.హీరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క సమావేశం ఈ నెల 16వ తేదీన(శుక్రవారం) నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ సహకార సంఘం అధికారి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాథమిక సహకార సంఘం పునరుద్దీకరణ వివిధ అంశాలపై చర్చ జరుగుతుందని, ఈ సమావేశంను ఓబుళాపురం గ్రామ సచివాలయం ఆవరణలో ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బ్యాంకు నూతన కార్యాలయ మార్పు ప్రారంబోత్సవం

డి.హీరేహాళ్, మే 05 ప్రభాతవార్త:


బ్యాంకు ప్రారంబోత్సవాన్ని నిర్వహిస్తున్న సిబ్బంది.

డి.హీరేహాళ్ మండల పరిధిలోని మురడి గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు నూతన కార్యాలయ మార్పు ప్రారంబోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ శ్రీహరి, సీనియర్ మేనేజర్ ధనుంజయ, మురడి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్శ్రీనివాసులు, పీల్డ్ఆఫీసర్ ఉత్తమ్, మోరిక్యాషియర్ బాలాజీ నాయక్ తదితరులుపాల్గొని బ్యాంకులో పూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురడి ఎంపిటిసి గంగాధర, సర్పంచ్ గంగప్ప, రాయదుర్గం యూనియన్ బ్యాంక్ మేనేజర్లు పుల్లయ్య, ఖాతాదారులు తదితులు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి....సిఐటియూ


మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందిస్తున్న కార్మికులు, నాయకులు.

రాయదుర్గం, మే 05 ప్రభాతవార్త:

దేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఒకరోజు సమ్మె చేపడుతున్నట్లు తెలియజేస్తూ మున్సిపల్ కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ దివాకర్‌రెడ్డికి మరియు ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ దేశంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెను చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రధానంగా లేబర్ కోడ్స్‌ను రద్దుచేయాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, ఆప్కాస్ ప్రైవేట్ ఏజెన్సీలను అనుమతించవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, గత 17రోజుల సమ్మె కాలపు ఒప్పందాలకు సంబంధించిన జీఓలను జారీ చేయాలని, 12వ పిఆర్సి కమిటిని వెంటనే నియమించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మెను చేపడుతున్నట్లు ఈ సమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రాము, కార్మికులు అశోక్, రాజు, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించండి. ఎన్ఎంయూఏ

రాయదుర్గం రూరల్, మే 05 ప్రభాతవార్త:


తహాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎన్ఎంయూఏ నాయకులు.

ఏపీఎస్ ఆర్టీసి సంస్థ నందు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎన్ఎంయూఏ డిపో కార్యదర్శి హెచ్.తిప్పేస్వామి ఆధ్వర్యంలో సోమవారం తహాసీల్దార్ నాగరాజుకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ ఏపిఎస్ఆర్టీసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు సుదీర్ఘకాలంగా డిపో, జిల్లా,జోనల్, రాష్ట్రస్థాయి అధికారు లదృష్టికి దాదాపు 6నెలలపైబడి తీసుకొని వచ్చినప్పటికి కనీసం పరిష్కరము చూపించకపోవడం సరికాదని, ఇది కక్షసాధింపు చర్యలు చేయడం వలనపనిచేస్తున్న సిబ్బందిలో ఆందోళననెలకొని ఉన్నాయన్నారు. మెజిస్ట్రియల్ అధికారులు ఉన్న దృష్టికి మా డిపో పరిధిలో ఉన్న ఈ క్రింది సమస్యలు తీసుకొనివస్తూ మీద్వారా ప్రభుత్వ పరంగా పరిష్కారంకు ఆదేశాలు ఇప్పించి సంస్థను సిబ్బందిలోఉన్న ఆందోళనలు తొలగించాల్సిందిగా కోరారు. ఉద్యోగుల పనిష్మెంట్ల విషయంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఇచ్చిన 01/19సర్కులర్ అమలుచేయాలని, సిక్‌లీవ్‌లకు పూర్తిజీతం ఇవ్వాలన్నారు. గ్యారేజ్ సిబ్బందికి అవసరమైన పనిముట్లు అందించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు ఎంఎండి షఫీ, రీజినల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవినాయక్, డిపో అధ్యక్ష కార్యదర్శులు జిలాన్, హెచ్.తిప్పేస్వామి, గ్యారేజ్ అధ్యక్షులు దూద్‌పీరా, సిసిఎస్ డెలిగేట్ ఈ.నాగరాజు, ట్రెజరర్ యోగేంద్రకుమార్, సీనియర్ నాయకులు ఎస్ఎంకె నాయక్, కే.ఈశ్వర్‌రెడ్డి, ఈ.రామాంజినేయులు, జీఎల్ రామాంజి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీల లెక్కింపు పకడ్బంధీగా జరిగేలా చర్యలు చేపట్టేరా..?!

**-మార్చి 18న జరిగిన హుండీల లెక్కింపులో నగలమూట కాజేసే యత్నం -సీసీ కెమెరాల నిఘా, పోలీస్ బందోబస్తు మధ్య నిర్వహించాలంటున్న భక్తులు -నేడు పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు**

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త



హుండీల లెక్కింపులో ఎలాంటి అవకతవకలు, చోరీలు జరుగకుండా ఆలయ అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. ఈనెల 6వ తేదీన మంగళవారం ఆలయంలో శ్రీవారి హుండీల లెక్కింపు జరుగనున్న నేపధ్యంలో గత మార్చి నెల 18వ తేదీన హుండీల లెక్కింపు సమయంలో జరిగిన నగలమూట మాయం చేసే యత్నం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు. హుండీల లెక్కింపు విశాలమైన గదిలో చుట్టూ సీసీ కెమెరాల పర్యవేక్షణలో, పోలీసు బందోబస్తు మధ్య నిర్వహించాలంటున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే ఆలయ సిబ్బంది, భక్తులు, భక్త సమితుల సభ్యులు తప్పక డ్రస్ కోడ్ పాటించడంతోపాటు ప్రతిఒక్కరినీ హుండీల లెక్కింపునకు ముందు, లెక్కింపు తరువాత క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరుతున్నారు. హుండీ లెక్కింపు సమయంలో లెక్కింపు కేంద్రం నుండి ఎవరూ లోపలికి బయటికి పదేపదే రాకపోకలు సాగించకుండా చర్యలు తీసుకోవాలంటున్నారు. హుండీ లెక్కింపులో లోటుపాట్లు, అవకతవకలు జరుగకుండా, ఎవరూ చేతివాటం ప్రదర్శించకుండా చూడాల్సిన బాధ్యత ఆలయ అధికారులపై ఉందంటున్నారు. లేనిపక్షంలో గత మార్చి 18వ తేదీన జరిగిన హుండీ లెక్కింపులో ఒక స్వీపర్ హుండీలో మహిళా భక్తురాలు నిలువుదోపిడి ఇచ్చి సమర్పించిన బంగారు, వెండీ ఆభరణాలతో కూడిన నగల మూటను మాయం చేసే యత్నం చేసి లెక్కింపు అనంతరం ఒక అర్చకుడు నగల మూట విషయాన్ని అధికారుల వద్ద ప్రస్తావించడంతో గది శుభ్రం చేస్తుండగా తనకు దొరికిందని తెచ్చి ఇవ్వగా దాన్ని తిరిగి హుండీలో వేసిన విషయం తెలిసిందే. ఈ ఘటన జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగానూ సంచలనం రేపిన విషయం తెపగా నిలువు దోపిడి ఇచ్చిన భక్తురాలి కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించిన విషయం విధితమే. మళ్లీ అలాంటి ఘటనలు జరుగకుండా ఆలయ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని భక్తులు కోరుతున్నారు.

## మెట్టుని కలిసిన యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి పూలచెర్ల సురేష్

కణేకల్లు, మే 05 ప్రభాతవార్త:


మెట్టు గోవిందరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పూలచెర్ల సురేష్‌కుమార్ మండల నాయకులు మరియు పూలచెర్ల జగనన్న, యూత్‌టీంతో కలిసి రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిని మర్యాద పూర్వకంగా సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పార్టీకి కష్టకాలంలో అండగా ఉన్న ప్రతి కార్యకర్తను గుర్తిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రచ్చుమర్రి హళ్లి నాగరాజు, పరశురామ్, ఎర్రిస్వామి, శ్రీకాంత్, ఈశ్వర్, సూరి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నీటి తొట్టెల నిర్మాణాలతో పశువులకు తాగునీటి సౌకర్యం

తనకల్లు, మే 05 ప్రభాతవార్త:


పశువులకు అందుబాటులో ఉంటున్న నీటి తొట్టెలు

మండలంలో అర్హులైన గ్రామాలకు ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాలలో పశువులకు నీటి తొట్టెలు కట్టడంతో ఆవులు, గొర్రెలు, మేకలతో పాటు పక్షులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకానికి గత నెల 19వ తేదీన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ టి సదములో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. టి. సదములో శంకర ఈ తొట్టిని వారంలోనే పూర్తిచేసి నీటితో నింపడంతో పశువులకు బాగా ఉపయోగపడుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోండి - ఎంపిడిఓ


ఎంపిడిఓ రెడ్డప్ప

తనకల్లు, మే 05 ప్రభాతవార్త:

తనకల్లు మండలంలో ఉన్న ఎస్సీ కులానికి చెందిన వారు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు అర్హులైన వారు ఆన్లైన్‌లో ఈ నెల 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ రెడ్డప్ప సోమవారం పేర్కొన్నారు. కావున ఎస్సీ కులానికి చెందిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## లక్ష్మీదేవి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి

గుడిబండ మే 5 ప్రభాతవార్త


లక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎంఎల్సీ

మండల పరిధిలోని కెఎన్‌పల్లి గ్రామంలో లక్ష్మీదేవి ఉత్సవాలను జరిగాయి. ఈ ఉత్సవాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రొళ్ల మండలంలోని పిలుగుండ్ల గ్రామంలో నిర్వహించిన గుట్టే లక్ష్మీదేవి ఉత్సవాల్లో పాల్గొని వేదపండితులు చేత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి, కెఎన్ పల్లి సురేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గురుమూర్తి, శ్రీధర్, లోకేష్, గిరే తిమ్మప్ప, కార్యదర్శి ఈరన్న, తిప్పేస్వామి, ఉమేష్, శ్రీనివాస్, నాగరాజు, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష పత్రాలు ఆధారంగా ఎరువుల వాడకం

**- ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు - అనంతపురం వ్యవసాయ అధికారి పి.శ్రీనాథ్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ శ్రీనాథ్‌రెడ్డి



భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శింగనమల, మే 5 ప్రభాతవార్త

రైతులు భూసార పరీక్ష పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని, రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఎన్. అన్వేష్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం భూసార పరీక్ష కేంద్రం అనంతపురం నుంచి వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి, మండల కేంద్రంలోని పిఏసిఎస్‌లో రైతులకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూసార పరీక్షలు ప్రతి మూడు సంవత్సరాలకోసారి నిర్వహించుకోవాలని వి ఆకారంలో గోతులు తియ్యాలని, వ్యవ సాయ పంటలకు 15 సెంటీమీటర్లు, పండ్లతోటలకైతే మూడు అడు గుల లోతు తియ్యాలని, ఒక ఎకరాకు నాలుగైదు సార్లు మట్టి నమూనా తీసి వాటిని బాగా కలిపి ఎదురెదురు బాగాలను తీసి వేసి అర్థకేజి వచ్చే వరకు అలా చేసి వచ్చిన మట్టిని ల్యాబ్‌కు పంపాలని సూచించాలని, భూసార పరీక్ష పత్రాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్ట డం వల్ల రైతుకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడ కం వల్ల భూమి ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. అలాగే మొక్కకు అందుబాటులో ఉండే పోషకాలు అందుబాటులో లేకుండా పోతాయన్నారు. కావున రైతులు తగిన మోతాదులోనే ఎరువుల వాడకం చేపట్టి అధిక దిగుబ డులు సాధజంచ వచ్చన్నారు. సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు, వర్మీ కంపోస్టు తదితర ఎరువులు వాడటం వల్ల నేల సారవంతం అవుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అక్కమ్మ, విశ్వేశ్వరి, పిఏసిఈఓ నారాయణస్వామి, వారి సిబ్బంది రైతు సేవా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందాలి

**- గత ప్రభుత్వంలో రికార్డుల్లో అన్ని తప్పిదాలే - వాటిని సరి చేయాల్సిన బాధ్యత అధికారుల మీదే ఉంది - అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష - గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకూడదని సూచన**

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

అర్హత ఉన్న ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు సూచించారు. ఈ పథకం అమలుపై అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల కన్వీనర్లతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మండలాలు, రెవెన్యూ గ్రామాల వారిగా సమీక్ష చేశారు. ప్రతి రెవెన్యూ గ్రామంలోనూ రైతు పట్టాదారు పాసు పుస్తకాలు ఎన్ని ఉన్నాయి.. ఎంతమందికి పీ.ఎం. కిసాన్ పథకం వస్తోంది... ఎంత మందికి రాలేదన్న అంశాల గురించి ఆరా తీశారు. పీఎం కిసాన్ రైతులకు ఎందుకు అందలేదన్న వివరాలు కూడా అధికారుల వద్ద సమగ్రంగా ఉండాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రికార్డుల్లో తప్పిదాలు ఉన్నాయని వాటిని సరిచేయాల్సిన బాధ్యత అధికారుల మీద ఉందన్నారు. అర్హత ఉన్న ఏ ఒక్క రైతుకు కూడా అన్యాయం జరగకూడదు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ప్రభుత్వం నియమ నిబంధనలు ఇప్పటికే విడుదల చేసిం దన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధమైం దని ,ప్రతి రైతు కుటుంబానికి 20 వేలు ఆర్థిక సహాయం అందు తుంద న్నారు. కౌలు రైతులకు కూడా ఈ పథకం వర్తిస్తుందన్నారు. ప్రభు త్వం సొంత భూమి లేని కౌలు రైతు లకు కూడా ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయం తీసుకుం దని, ఏపీ ప్రభుత్వం అందించే 20 వేలను.. మూ డు విడతల్లో ఇస్తారన్నారు. ఈ 20వేలల్లో పీఎం కిసాన్ పథ కం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారన్నారు. త్వరలోనే ఈ పథకం అమలవుతుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..



తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, మండల కన్వీనర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీత

# కాటిల్ షెడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకి వినతి

బుక్కరాయసముద్రం మే 5 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండలంలో క్యాటిల్ షెడ్లు మంజూరు చేయడంలో పారదర్శకత పాటించడంలేదని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్,ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ దృష్టికి బుక్కరాయసముద్రం జడ్పీటీసీ నీలం భాస్కర్ తీసుకువెళ్ళారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ మండలంలో చాలావరకు పశువుల లేని వారికే క్యాటిల్ షెడ్లు మంజూరు అయ్యాయి అన్నారు.అన్ని అర్హతలు ఉన్న చాలమందికి పశువులు కలిగిన రైతులు అధికారులకు అప్లికేషన్ పెట్టుకున్నా ఎలాంటి స్పందన లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయం పై డిశంబర్ నెలలో క్యాటిల్ షెడ్లు కొరకు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ దృష్టికి లబ్ధిదారుల పేర్లతో సహా విన్నవించామన్నారు.ఈ విషయంలో డ్వామా పిడి స్పందిస్తూ పిడి ఆఫీసునుంచి 8 మంది లబ్దిదారుల జాబితాను ఎంపీడిఓ ఆఫీసుకు పంపించామన్నారు.మండల అధికారులు అందరికీ అప్లికేషన్ ప్రాసెస్ చేస్తే టిడిపి నాయకులతో సమస్యలు వస్తాయని కేవలం ముగ్గురికి మాత్రమే పంపించారు.కలెక్టర్ నుండి శాంక్షన్ వచ్చినా ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నా రు.ఇప్పటికి మూడు నెలలు కావస్తున్న ఎలాంటి స్పం దనలేదన్నారు. ఇదే విషయం పిడిని అడిగితే మంజూరు చేశామ న్నారు. ఎంపీడీవోను అడి గితే ఇంకా శాంక్షన్ కాలేదు అంటు న్నా రు. ఈ విషయం పై విచార ణచే పట్టి అర్హులైన వారికి మంజూరు చేయాలని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీ టీసి శివారెడ్డి, చెదుళ్ళ సర్పంచు శ్రీనివాసరెడ్డి,సాకే లక్ష్మినారా యణ,బుల్లే రాజా,పూల రవి, సత్యనారాయణ, తదితిరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేస్తున్న జడ్పిటీసీ భాస్కర్

# విద్యావ్యవస్థలో ప్రభుత్వ అసంబద్ధ విధానాలపై నిరసన

**- ఎమ్మార్వోకి ఏపీటీఎఫ్ వినతి పత్రం**

అనంతపురం న్యూటౌన్, మే 5 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు విద్యావ్యవస్థలో అసంబద్ధ విధానాలు వ్యతిరేకంగా సోమవారం సాయంత్రం 4:00 గంటలకు అనం తపురం తహసిల్దారు కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 117 వలన గత కొన్ని సంవత్సరములుగా విద్యారంగ తీవ్ర సంక్షో భంలో నెట్టివేయబడింది. 117 జీవో రద్దు అనే అజెండాతో ఎలక్షన్ లో గెలుపొందిన ఈ ప్రభుత్వం అశాస్త్రీయ అసంబద్ధమైన నిర్ణయాలతో విద్యారంగాన్ని మరింత అతలాకు తలం చేసే విధంగా చర్యలు తీసుకుంటోందన్నారు.

12వ పిఆర్సిని జూలై 2023 నుండి అమలు చేయ వలసి ఉన్నా ఇప్పటికే ఆలస్య మైనందున 30శాతం మధ్యంతర భృతిని వెంటనే విడుదల చేయాలని బకాయి పడ్డ మూడు డీఏలను తక్షణమే విడుదల చేయా లని కోరారు. ఈ సమాంతర బోధనా మాధ్యమాన్ని పునరుద్ధ రించా లని ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాలని పాఠశాల పూర్వపు స్వరూపాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా ఏపిటిఎఫ్ ఆధ్వ ర్యంలో జిల్లా వ్యాప్తంగా 9వ తేదీన ధర్నా కార్యక్రమం 14వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమం దసల వారీగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు సతీష్ కుమార్ నరేష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్ వలి రాష్ట్ర కౌన్సిలర్ వెంక టరమణ నాయకులు గురురాజ్ ఓబులేసు సూర్యనారాయణ ఎల్లప్ప ఆంజ నేయులు పట్నం శ్రీనివాసులు సాయప్ప భాగ్యరాజ్ శ్రీనివాస్ మూర్తి తిప్పే స్వామి బి కే ఎస్ శ్రీనివాసులు హనుమంతు అడవి రాజు పుల్లయ్య చిదంబరయ్య రంగనాయకులు ఈశ్వరయ్య హిమగిరి ప్రసాద్ శ్యామ్ పవన్ నస్రుల్లా మన్సూర్ షేక్షా వలి ఆంజనేయులు ఫక్రుద్దీన్ కలీ ముల్లా సుంకన్న ఓబులేసు తదితరులు 60 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



తహశీల్దారుకు వవినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త మృతి

**పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోయాం పల్లె సింధూ**

**- నివాళులు అర్పించిన మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి**

నల్లమాడ: మే 05 ప్రభాతవార్త,

మండల పరిధిలోని ఎర్రవంకపల్లికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త మండల వేణు గోపాల్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు .ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వేణు గోపాల్ పార్థివ దేహాన్ని సందర్శించి,ఆ కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు. మృతుడు గోపాల్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఒక నిబద్ధత కలిగిన టీడీపీ కార్యకర్త వేణుగోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పార్టీకి నిబద్ధత కలిగిన కార్యకర్తగా వేణుగోపాల్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన లేని లోటు ఆ కుటుంబానికి ,పార్టీకి తీరని లోటని ఇది ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేని దనీ మాజీ మంత్రి పల్లె రఘునా థ్ రెడ్డి పేర్కొన్నారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నం లక్ష్మీ నారాయణ, ప్రసాద్ రెడ్డి, రామాంజినేయులు, శ్రీరాములు, ఎర్ర వంకపల్లి గ్రామస్తులు ,టీడీపీ కూటమి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న మాజీ మంత్రి పల్లె

# విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మెటీరియల్ మంజూరులో జాప్యం లేకుండా చూడండి

**- విద్యుత్ శాఖ ఎస్.ఈ సంపత్ కుమార్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - ఎమ్మెల్యే సునీత, పరిటాల శ్రీరామ్ తో ఎస్ఈ మర్యాదపూర్వక భేటీ - ధర్మవరంలో విద్యుత్ సమస్యలను ఎస్.ఈ దృష్టికి తీసుకెళ్లిన శ్రీరామ్**

అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో

రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు, మెటీరియల్ మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా విద్యుత్ శాఖ ఎస్.ఈ.సంపత్ కుమార్‌కు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఇటీవల నూతన ఎస్.ఈగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో రైతులు ఇప్పటికే ట్రాన్స్ ఫార్మర్లకు దరఖాస్తులు చేసుకున్నారని, వాటిని త్వరితగతిన మంజూరయ్యేలా చూడాలన్నారు. అలాగే కండక్టర్లు, ఇతర మెటీరియల్ అందించడంలో జాప్యం ఉండకూడదన్నారు. వేసవి నేపథ్యంలో రైతుల నుంచి వచ్చే ఫిర్యాదుల పట్ల సిబ్బంది వెంటనే స్పందించేలా చూడాలన్నారు. అలాగే ధర్మవరం నియోజకవర్గంలో రైతుల సమస్యలను పరిటాల శ్రీరామ్ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. ట్రాన్స్ ఫార్మర్లు,లో వోల్టేజి, విద్యుత్ సరఫరాకు అంతరాయం వంటి అంశాల గురించి ఎస్. ఈ కి వివరించారు. ఈ సమస్యలు పరిష్కరించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్‌లను కలిసిన ఎస్ఈ సంపత్ కుమార్

# ఆర్.డి.టి సేవలను కొనసాగించడానికి అనుమతి ఇవ్వండి

బుక్కరాయసముద్రం, మే 5 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్‌డిటి సంస్థ గత 56 సంవత్సరాలనుండి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అందరికి తెలిసిన విషయమే,ఆ రోజు కరువు నుండి కరోనా వరకు అనేక రకాలుగా తిండికి,గుడ్డకి సొంత ఇంటికి సమాజంలో స్వేచ్ఛకి దూరంగా ఉన్న ప్రతి కుటుంబానికి అభివృద్ధి చేసే ఆర్‌డిటి సంస్థకి ఎఫ్.సి.ఆర్.ఎ రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ సోమవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని షిరిడిసాయిబాబా కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ఎమ్మెలే బండారు శ్రావణీశ్రీ,జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ కి ఆర్‌డిటి సంఘం సభ్యులు,ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగ ఆర్‌డిటి సంఘం సభ్యులు రేకులకుంట నల్లప్ప మాట్లడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు చదువు,ఆరోగ్యం,ఇండ్లు,జీవనోపాధికి, వికలాంగులకు క్రీడలు తదితిర అభివృద్ధివిషయంలో పేదలకు అండగా ఉంటి ఎన్నో సేవలు అందిస్తున్న సంస్థకి ఎఫ్ సిఆర్ఎని రద్దుచేయడం వల న సంస్థకు వస్తున్న నిధులు ఆగి పోవడంతో ఎంతో మంది పేద ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు.ఎంతోమంది చదువులు మధ్యలో నిలిపి వేయాల్సి వస్తుంది. సంస్థకు నిధులువ చ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో చెన్నంపల్లి మహే ష్,శివశంకర్, పుల్లయ్య,సాయి,బొమ్మ లాట పల్లి శ్యాం, శశిరేఖ, వెంకట రాముడు, పుల్లప్ప,కొండన్న, రమాదేవి, సుబ్రమాణ్యం తదితి రులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శ్రావణీశ్రీ కి వినతిపత్రం అందజేస్తున్న ఆర్‌డిటి సంఘం సభ్యులు

# వైసిపి పాలనకు కూటమి పాలనకు తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లండి

**- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత**

అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధి, అందిన సంక్షేమ పథకాలు 11 నెలల పాలనలో పింఛన్లు మినహా ఏ ఒక్క సంక్షేమ పథకం అందని తీరును వివరిస్తూ నాటి వైసిపి పాలనకు నేటి కూటమి పాలనకు ఉన్న తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి జిల్లా నగర అనుబంధ కమిటీలలో నియమితులైన నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి శలువాతో కప్పి పుష్పగుచ్చాలు అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో కష్ట పడ్డ ప్రతి ఒక్కరికీ పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పించామన్నారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి, సంక్షేమం వైసిపి పాలనలో ప్రజలకు అందించామని కూటమి పాలనలో అవినీతి తప్ప అభివృద్ధి సంక్షేమం కనిపించడం లేదన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



అనంతను సన్మానిస్తున్న వైసిపి నేతలు

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

**- టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ**

శింగనమల,

మే 5 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఇటీవల అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ కోరారు. సోమ వా రం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని షిర్డిసాయి కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో టిడిపి మ ండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, మాజీ వైస్ ఎంపిపి సి.వెంకటేష్, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణశర్మకు వినతిపత్రం అందిం చారు. రైతులు అప్పులు చేసి పంట సాగు చేస్తే అకాల వర్షాలకు ఈదురు గాలులకు పంట తీవ్రంగా నష్టపోయారని, శింగనమల ఆయకట్టు కింద దాదాపు 1800 ఎ కరాలు వరి పంట సాగు చేశారని, అయితే తీరా కోత సమయంలో ఈదురుగాలులు, అకాల వర్షానికి పంట నేలమట్టమైందని, వరి పంట మరోసారి వరి కయ్యల్లోనే మొల కెత్తుతోందని కావున పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు.



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వవినతి పత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

**11కెవి వైరును మార్చండి :** మండల పరిధిలోని నాయినవారిపల్లి గ్రామంలో బిసి కాలనీలో గ్రామం మధ్యలో 11కెవి విద్యుత్ వైరు వెళ్తోందని అత్యంత విద్యుత్ సరఫరా ఉన్న లైన్ చాలా కిందిగా ఉండటంతో ప్రజలు ఇటీవల తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి బిసి కాలనీ నుంచి 4 స్తంభాలు పక్కకు తొలగించాలని టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ విద్యుత్ అధికారులను కోరారు.

## ఉద్యోగులను పారదర్శకత జవాబుదారీతనం పెంచడం సమాచార హక్కు చట్టం ఉద్దేశం

అనంతపురం వైద్యం మే 5 ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులలో పారదర్శకత జవాబుదారీతనం పెంచడమే సమాచార హక్కు చట్టం యొక్క ప్రధాన ఉద్దేశం అని అనంతపురం జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఒన్నూరప్ప అన్నారు. సోమవారం వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని మలేరియా విభాగంలో విభాగాధిపతి ఓబులు అధ్యక్షతన ఉమ్మడి అనంతపురం జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారులు ఉద్యోగులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చిందని ఈ చట్టంలో భాగంగా పౌరుడు అడిగిన సమాచారాన్ని నిర్దేశిత సమయంలో ప్రభుత్వ అధికారులు అందజేయాలని తెలిపారు. సందర్భంగా ఉద్యోగులు లేవనెత్తిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, సూపరిటెండెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బలిజ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

అంతపురం వైద్యం మే 5 ప్రభాతవార్త

ప్తదవ తరగతి ఫలితాల్లో 550 మార్కులకు పైగా సాధించిన బలిజకుల విద్యార్థులకు రాయలసీమ బలిజమహా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు టి. శంకరయ్య తెలిపారు ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదవడానికి పదవ తరగతి మార్గదర్శకంగా ఉంటుందని అలాంటి పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం రాయలసీమ బలిజ మహా సంఘానికి ఆనవాయితీగా వస్తుంది అని అందులో భాగంగా పది ఫలితాలలో ప్రతిభ కనబరిచిన బలిజ విద్యార్థులకు జూన్ 1వ తేదీన రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కార ప్రధానం జరుగుతుందని కావున 10 ఫలితాలలో 550 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు తమ ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ మార్కుల జాబితా కుల ధ్రువీకరణ పత్రం ఆధార్ కార్డ్ మరియు రెండు ఫోటోలు జతచేసి రాయలసీమ బలిజ మహా సంఘం కార్యాలయానికి నేరుగా గాని ,పోస్టు ద్వారా కానీ ఈనెల 27వ తేదీలోగా చేర్చాలని ఆయన తెలిపారు

## అయ్యప్ప ఆలయంలో వార్షికోత్సవ పూజలు

ఓబుళదేవరచెరువు, మే 5, ప్రభాతవార్త : మండల కేంద్రానికి సమీపంలోని యం కొత్తపల్లి బండపై వెలసిన అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం 13వ వార్షికోత్సవ పూజలు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పచ్చార్ల మాట్లాడుతూ... శబరిమల అయ్యప్పస్వామి సన్నిధి ప్రధాన అర్చకులు మేల్ తాంత్రీ బ్రహ్మశ్రీ కంఠారు రాజీవరు సమక్షంలో 2012 మే 5వ తేదీన భూమి పూజు నిర్వహించి ఆలయ నిర్మాణానికి చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి యేటా మే 5న అయ్య ప్పస్వామి ఆలయంలో వార్షికోత్సవ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముం దుగా విద్యాగణపతి, సుబ్రహ్మణ్యస్వామి, శివాలయంలో దీపారాధన, అయ్య ప్ప మూలవిరాట్‌కు పంచఫలాలు, పాలు, పెరుగు, నెయ్యి, తేనే, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించామన్నారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించి దీపధూప, నేవేద్యం సమర్పించి, మహా మంగళహారతి, నీరాజ నాలు పలికారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## ఎస్సీ హాస్టల్ విద్యార్థికి మంత్రిచే సన్మానం

ఓబుళదేవరచెరువు, మే 5, ప్రభాతవార్త : పది పరీక్షా ఫలితాల్లో ఓడిసి ఎస్సీ హాస్టల్ విద్యార్థి అంజిత్ కుమార్ 570 మార్కులు సాధించి సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా టాపర్‌గా నిలిచాడు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పది, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సాంఘిక సంక్షేమ వసతి గృహాలకే వన్నె తెచ్చిన మొదటి పది మంది విద్యార్థులను అభినందిస్తూ రేపు(బుధవారం) విజయ వాడలో కార్యక్రమం నిర్వహిస్తారని హెచ్‌డబ్లుఓ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.

## వ్యక్తిపై కేసు నమోదు

యల్లనూరు, మే 5 ప్రభాతవా ర్తయల్లనూరు మండలం గడ్డంవారిపల్లి గ్రామానికి చెందిన పుటకాల అంకన్న ఫిర్యాదు మేరకు బొచ్చ నాగేష్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2023 ఏప్రిల్ 10 తేదీన పుటకాల అంకన్న తనకు చెందిన 93 గొర్రెలు, 33 గొర్రె పిల్లలు, మొత్తం 126 గొర్రెలను, 01 జత 23 వేల చొప్పున మొత్తం 126 గొర్రెలను 10,69,000 రూపాయలకు వైఎస్సార్ కడప జిల్లా, తొండూరు మండలం, కారంపల్లి గ్రామం నకు చెందిన బొచ్చనాగేష్ అనే అతనికి అమ్మినాడని,అతను అడ్వాన్స్ గా 63 వేల రూపాయలు ఇచ్చి తీసుకొని వెళుతూ ఒక నెల రోజులు సమయం లో మిగితా సొమ్ము ను చెల్లిస్తానని చెప్పినాడని, అయితే గొర్రెలు కొనుగోలు చేసిన వ్యక్తి అయిన బొచ్చనగేష్ ఇంతవరకు డబ్బులు చెల్లించక పోగా పెద్దమనుషులు ద్వారా పంచాయితీ చేసినా, డబ్బులు ఇచ్చేది లేదని మీ దిక్కున చోట చెప్పుకోండి అంటూ బెదిరిస్తున్నాడని అంకన్న ఫిర్యాదు మేరకు బొచ్చ నగేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## నేడు అక్కమ్మ దేవతల పరుష శుభ సందర్భంగా ఉచిత నాటక ప్రదర్శన

కూడేరు, మే 5 ప్రభాతవార్త

నేడు మంగళవారం కరుట్లపల్లి గ్రామంలో అక్కమ్మ దేవతల పురుష మహోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్పి వెంకటనాముడు ఆధ్వర్యంలో గొప్ప నాటక ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా చింతామణి, సత్య హరిచంద్ర, గయాపాక్యానం తదితర సీన్లు ఉంటాయని తెలిపారు. ఈ నాటక ప్రదర్శన అమ్మవార్ల జాతరకు వచ్చే ప్రతి ఉచితంగా ఒక్కరూ తిలకించ వచ్చని ఆయన సూచించారు. కావున భక్తాదులు అమ్మవారి దర్శనానంతరం నాటక ప్రదర్శనను తిలకించి మమ్మల్ని సంతోష పరచగలరన్నారు.



నాటక ప్రదర్శన పత్రిక

## చౌక ధాన్య డిపోలపై విజిలెన్స్ అగస్మాత్తుగా దాడులు

అనంతపురం కలెక్టరేట్ మే 5 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాలో సోమవారం అనంతపురము ప్రాంతీయ నిఘా అధికారి వై బి పి పి ఏ టీ. ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లాలోని చౌకధాన్యపు దుకాణాము పై ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగినది. చౌక ధాన్యపు డిపో షాప్ నెం:1243007, గాండ్లపెంట మండలం గాండ్లపెంటలోని చౌక ధాన్యపు డీల ర్ పి. పీరా సాహెబ్ పై రేషన్ షాపులో పుస్తక మరియు భౌతిక నిల్వలలో నిత్యా వసరాల చట్ట ప్రకారం ఉండవలసిన వాటికన్నా ఎక్కువ వ్యత్యా సాలను గుర్తించామని విజిలెన్స్ అధికారం చెప్పారు. ఎక్కువ వ్యత్యాస ములు ఉండుట హ్యాపీ షాపులు యాక్ట్ 1955 ప్రకారం నేరము. కనుక భౌతిక నిల్వలను జప్తు చేసి స్థానిక రెవిన్యూ అధికారులకు అప్పగించి, 6 ఏ కేసు నమోదు నమోదు చేశామని చెప్పారు. చౌక ధాన్యపు డిపోల తనిఖీలలో సి ఐ. కె. శ్రీనివాసులు, ఏవో జే.వాసు ప్రకాష్, కే. అశోక చక్రవర్తి, ఎంఆర్ ఐ, మరియు సిబ్బంది.

## జిల్లా పోలీసు కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 74 పిటీషన్లు

**జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పిటీషన్లను స్వీకరించిన అదనపు ఎస్పీ**

అనంతపురం కలెక్టరేట్ మే 5 ప్రభాతవార్త జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వ హించిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక కార్యక్ర మానికి ప్రజల నుండీ 74 పిటీషన్లు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదే శాలతో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్ర మం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. అదనపు ఎస్పీ పిటీ షనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్ట పరంగా చర్యలు తీసు కునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈకార్యక్రమంలో మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

## టిడిపి కార్యకర్తల జోలికొస్తే ఖబడ్దార్

మొదటిపేజి తరువాయి...

ను పెట్టి రైతుల భూములను హక్కులను కోల్పోయేలా పట్టాదార పాస్ పుస్తకాలపై తన ఫోటోను జగన్ ముద్రించుకున్నారని ఘాటుగా విమర్శించారు. తమ పాలనలో సూపర్ సిక్స్ అమలు చేయడంలో భాగంగా వచ్చేనెల నుండి అమ్మ ఒడి పథకం రానుందని చెప్పారు. సమావేశంలో కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ పొజిషన్లో ఉన్న 237 మందికి ఇక్కడ ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తున్నామని వివరించారు. ఎవరైనా తమ స్థలాల్లో ఇల్లు కట్టుకొని చాలా ఏళ్లుగా నివసిస్తూ పట్టాలు లేకుండా ఉంటే సంబంధిత ఇంటికి కరెంటు బిల్లులు మొదలగు వాటిని తీసుకొచ్చి ఆన్లైన్లో దరఖాస్తు చేస్తే రిజిస్ట్రేషన్ తో కూడిన పట్టాలను మంజూరు చేస్తామని చెప్పారు. దీనివల్ల ఇళ్లపై రుణ సదుపాయం కూడా పొందవచ్చు అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రమేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, రెవెన్యూ అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న మంత్రి

## త్వరలో రాప్తాడు నియోజకవర్గానికి మార్కెట్ యార్డ్ తీసుకొస్తాం

మొదటిపేజి తరువాయి...

కేంద్రంలో మార్కెట్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేస్తామని.. ఆటో నగర్‌లో స్థలాన్ని పరిశీలి స్తున్నట్టు చెప్పారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న 15మందిలో సగం మంది మహిళలకు అవకాశం దక్కిందన్నారు. ఏవైనా సమావేశాలు జరిగితే మహిళా డైరెక్టర్లంతా హాజరు కావాలని.. మీ స్థానంలో మీ భర్తలు హాజరు కాకూడ దన్నారు. మీకిచ్చిన పదవులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. పార్టీ కోసం ఎంతో మంది కష్టపడ్డారని.. దాని ఫలితంగానే ఇంత మెజార్టీ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు కొంతమందికి పదవులు వచ్చాయని.. మిగిలిన వారు తమకు పదవులు ఇవ్వలేదని అసంతృప్తి చెందవద్దని.. త్వరలోనే అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఎవర్నీ విస్మరించే పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు.



డైరెక్టర్లతో ఎమ్మెల్యే పరిటాల సునీత

# ఎమ్మెల్యే బాలకృష్ణ చేతుల మీదుగా డైనింగ్ హాల్‌కు భూమిపూజ

**- రూ.85 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో ఆధునిక భోజనశాల నిర్మాణం - ఆర్డిటి సంస్థ సహకారంతో విద్యార్థుల కోసం కీలక అభివృద్ధి కార్యక్రమం - ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటోంది - పాఠశాల అభివృద్ధిలో మరో కీలక అడుగు ఎమ్మెల్యే బాలకృష్ణ**

చిలమత్తూరు మే 5, ప్రభాతవార్త :
మండలంలోని టేకులోడు మహాత్మా జ్యోతిబాపూలే ఎంజెపి గురుకుల పాఠశాలలో రూ.85 లక్షల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి.ఎస్.ఆర్) కియ అనుబంధ పరిశ్రమల నిధులతో ఆర్డిటి సహకారంతో నిర్మించనున్న నూతన డైనింగ్ హాల్ నిర్మాణానికి సోమవారం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, వసుంధర దేవి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్.డి.టి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆర్.డి.టి సంస్థ సహకారంతో నిర్మిస్తున్న ఈ డైనింగ్ హాల్ విద్యార్థులకు భోజన సౌకర్యాన్ని మెరుగు పరచడంతో పాటు, వారికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని ఎమ్మెల్యే బాలకృష్ణ తెలిపారు. ఈ ప్రాజెక్టు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, ఆర్డిటి సంస్థ సహకారం అభినందనీయమని అన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఈ నూతన డైనింగ్ హాల్ నిర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిలు వీరయ్య, శ్రీనివాసరావు, సురేంద్ర, స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, కొడికొండ బాలాజీ, తిప్పారెడ్డి, నందీశప్ప, మల్లికార్జున, శ్రీదేవి, విజయ్ కుమార్, సర్పంచ్ బయపరెడ్డి, ఎంపిడిఓ రమణ మూర్తి, స్థానిక అధికారులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

# జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి మంత్రి సవిత

పెనుకొండ మే 5 ప్రభాతవార్త
పట్టణంలోని ప్రభుత్వ పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ఈనెల 13వ తేదీన జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. జాబ్ మేళాలో పలు కంపెనీలు పాల్గొని దాదాపు 2000 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మెగా జాబ్ మేళాలో టెక్ మహీంద్ర ఈదు బ్రిడ్జ్ ఇండియా క్యాప్ జెమినీ హుండాయ్ మోటార్స్ టాటా ఎలక్ట్రానిక్స్, జె వై సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ హెటెరో డ్రగ్స్, విప్రో ఫ్లిప్ కార్ట్ కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, గ్రీన్ టెక్, మెట్రో టెక్ సాఫ్ట్ ఆల్ సెన్ టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ,, లాంటి 50 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ. ఎంఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని, మెగా జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు హాజరు కావలసి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు, 9966682246, 7981541994, 9398811689, ఫోన్ నంబర్స్‌కు సంప్రదించాలని తెలియచేసారు.


పోస్టర్లు విడుదల చేస్తున్న మంత్రి సవిత

# గ్రామాల్లో తాగునీటి సమస్యలు రానివ్వం..ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం మే 5 ప్రభాతవార్త
శింగనమల నియోజకవర్గం గ్రామాల్లో తాగునీటి సమస్యలు రానివ్వమని ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు. సోమవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని చెరువుకట్ట వద్దనున్న షిరిడిసాయి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ,జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ ముఖ్య అథితులుగా పాల్గొన్నారు.ఈ సందర్బంగ ఎమ్మెల్యే మాట్లడుతూ ప్రధానంగా తాగునీటి,రెవెన్యూ సమస్యల పై అధికంగా అర్జీలు వచ్చాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక గ్రామాల్లో తాగునీటి సమస్యలు పరిష్కరించామన్నారు.రానున్న రోజుల్లో మిగిలిన గ్రామాల్లో కూడ తాగునీటి సమస్యలేకుండా పరిష్కరిస్తామన్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పిదాలవల్ల జరిగిన భూముల రీసర్వేలో గ్రామాల్లో నష్టపోయిన అనేకమంది రైతులు అర్జిల రూపంలో వారి సమస్యలను తెలిపినట్టు తెలిపారు. సమస్యల పరిష్కరవేదికలో 400 పైగా అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.వీలైనంత వెంటనే పరిష్కారం చూపేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వివిదశాఖల జిల్లా అధి కారులు తదితిరులు పాల్గొన్నారు.


ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

# ప్రజా సమస్యల పరిష్కరించకపోతే నాయకులుగా మనమెందుకు..?

**కార్యకర్తలే పార్టీకి బలం - మండల రెవెన్యూ అధికారుల పని తీరు మార్చుకోవాలి - మండలంలో నాయకుల పనితీరు లోపం బలంగా కనబడుతోంది - విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట**

నల్లచెరువు మే 5 ప్రభాత వార్త పార్టీకి కార్యకర్తలే బలమని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. సోమ వారం స్థానిక మండల కేంద్రంలోని గీతా మందిరం నందు మండల కన్వీనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విస్తృత స్థాయి సమావేశానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల ప్రజలు, నాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సునీత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కావడంతో నల్లచెరువు మండల టాపర్. సాధిక కు విద్యార్థి 593 మార్కులు సాధించడంతో ఆ విద్యార్థికి ప్రత్యేక ఆహ్వాన పలికి పూలమాలతో ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలే ముఖ్య కారణమన్నారు.పార్టీకి బలం కార్యకర్తలేనన్నారు. కార్యకర్తలను పట్టించుకోకపోతే ఎంతటి నాయకులనైన సహించేది లేదన్నారు.మండలంలో పూర్తిగా నాయకుల పనితీరు లోపం బలంగా కనబడుతోందన్నారు.ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కార్య కర్తలు మనలను నాయకులుగా ఎన్నుకున్నారన్న విషయాన్ని ప్రతి నాయ కులు గుర్తుపెట్టుకో వాల న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునా యుడు ఆశయాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి కుల,మత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చూడడమే నాయకుల కర్తవ్య మన్నారు. కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తే పార్టీకి,నాయకులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. మండలంలో,గ్రామాలలో మండల గ్రామస్థాయి నాయకుల ఆధ్వర్యంలో నెలకొకసారి జరగాల్సిన కార్యకర్తల సమావేశం ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఎందుకు జరపలేదని మండల నాయకులను ప్రశ్నించారు. కార్యకర్తలతో గ్రామాలలో సమావేశాలు జరిపి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గమే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సూచించారు.మండల గ్రామాలలో నాయకుల పనితీరు ఇలానే ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు ందన్నారు.త్వరలో గ్రామస్థాయి,మండల స్థాయి క్లస్టర్ ఇన్చార్జిలు,బూత్ ఇన్చార్జిలు, మండల నాయకుల హోదాలలో మార్పుచేర్పులు ఉంటాయని తెలి పారు.బీసీ,మైనార్టీ,ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ రుణాలలో అవకతవకలు జరిగితే సహించేది లేదన్నారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఒక నల్లచెరువు మండలంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా సమస్య ఉందన్నారు.అనంతరం మండల రెవెన్యూ అధికారులు తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుం దని హెచ్చరించారు.రెవెన్యూ అధికారులు పనితీరు సరిగ్గా లేదని నిత్యం రెవెన్యూ సమస్యలతో మండల ప్రజలు తమ వద్దకు వస్తున్నారన్నారు.అనంతరం వివిధ గ్రామాల నుండి కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే వాటిని పరిశీలించి వాటి పరిష్కారానికి నాయకులు,అధికారులు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


మండల టాపర్ సాధిక కు సన్మానించిన ఎమ్మెల్యే కందికుంట


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే


విస్తృత స్థాయి సమావేశాన్ని హాజరైన మండల తెదేపా కార్యకర్తలు నాయకులు.

# ప్రజల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించండి - జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి , మే 5, ప్రభాతవార్త
ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి వినతులు సమర్పించిన ప్రజల యొక్క సమస్యలను జాప్యం లేకుండా నాణ్యతతో పరిష్కరించాలని శ్రీ సత్యసా యి జిల్లా ఎస్పీ వి.రత్న సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో ఎస్పీ స్వయంగా పాల్గొని 70 పిటీషన్లు స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరి ష్కరిం చాలని సూచించారు. ఈకార్యక్ర మంలో ఎస్పీతో పాటు డీఎస్పీ లు విజయ కుమార్, ఆదినారాయణ, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు ఆలకిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

# ఆర్డిటి సంస్థకాదు ప్రజల భావోద్వేగం

**- ఆర్డిటి నిధుల కొనసాగింపు బాధ్యత చంద్రబాబు తీసుకోవాలి - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త
జిల్లాలో పేదప్రజలకు సేవలు అందిస్తున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ కాదని, ఇక్కడ ప్రజల భావోద్వేగంతో కూడుకొని ఉన్న సంస్థ అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఎస్సీ, ఎస్టీ ప్రజా సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి అధ్యక్షతన జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిభిరానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వెళ్లి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజల కష్టాలను గట్టెక్కించేందుకై ఫ్రాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్డిటిని స్థాపించి దశాబ్దాల కాలంగా సేవలను ప్రజలకు అందిస్తున్నారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికి నిధులను అందించే ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూవల్ చేస్తున్న జాప్యం వల్ల జిల్లాలో ఆర్డిటి సేవలకు ప్రతి బంధకంగా మారాయన్నారు. దీంతో ఆర్డిటి సేవలు జాప్యం జరిగితే ప్రజా ఉద్యమంగా మా రడం తథ్యమని హెచ్చరిం చారు. తాను ఓ పార్టీకి ప్రతినిధిగా ఈ మాటను చెప్పడం లేదని, జిల్లా పౌరుడిగా ఆర్డిటి ఇక్కడ అందిస్తున్న సేవలను దగ్గరగా చూసిన వ్యక్తిగా మాట్లా డుతున్నానన్నారు. ఆర్డిటికి విదేశీ నిధుల కొనసాగింపుపై జరు గుతున్న జాప్యాన్ని నివారిం చేం దుకై ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు రాయల సీమ వాసిగా ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రంతో మాట్లాడాలని ఆయన సూచించారు.



ఆర్డిటి సంఘీభావ దీక్షలో మాట్లాడు తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

# సీఎం చంద్రబాబు పర్యటనపై ముందస్తు ఏర్పాట్ల పరిశీలన

**- హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, అసిస్టెంట్ కలెక్టర్ - 9న ఉరవకొండ ప్రాంతంలో హంద్రీనీవా వెడల్పు పనులు పరిశీలించనున్న సీఎం**

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 9న ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఉరవకొండ పట్టణం వద్ద నుండి రాగులపాడు పంప్‌హౌస్ వరకు హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను, ముందస్తు ఏర్పాట్లను సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ తదితరులు పరిశీలించారు. ఉరవకొండ పట్టణం, చిన్నముష్టూరు గ్రామం వద్దనున్న హంద్రీనీవా ప్రధాన కాలువ వంతెన నుండి కాలువ మీద లత్తవరం బ్రిడ్జీ, పీసీ ప్యాపిలి, వజ్రకరూరు మండలంలోని రాగులపాడు పంప్‌హౌస్ వరకు కాలువ వెడల్పు పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలో ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం, మండలంలోని లత్తవరం గ్రామంలో ముందస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ వెడల్పు పనులు గురించి, ఎన్ని చెరువులకు కాలువ ద్వారా నీరు అందిస్తున్నారు. పంప్‌హౌస్‌లో ఎన్ని రోజులు నీటిని పంప్ చేస్తారు తదితర వివరాలను హంద్రీనీవా అధికారులతో జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అనంతరం రాగులపాడువద్ద హెలీప్యాడ్, సభ నిర్వహించడం కోసం అవసరమైన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హంద్రీనీవా ఎస్ఈ రాజా స్వరూప్‌కుమార్, ఆర్డీవో ఎస్ఆర్బీఎస్ శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజగోపాల్, సీఐలు సయ్యద్ చిన్నగౌస్, బి.మహానంది, రాజు, మస్తాన్, కెనాల్ ఇంచార్జ్ డీఈఈ పి.వి. రమణ, తహాశీల్దార్లు మహబూబ బాషా, నరేష్‌కుమార్, ఎంపీడీవో రవి ప్రసాద్, జేఈలు సురేష్ నాయక్, భార్గవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్


రాగులపాడువద్ద ప్రధాన కాలువను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ.

# ముఖ్యమంత్రి పర్యటనపై ఆర్థిక మంత్రి సమావేశం

**- జిల్లా కలెక్టర్, ఎస్పీ, అసిస్టెంట్ కలెక్టర్‌తో చర్చించిన మంత్రి**

ఉరవకొండ, మే 5 ప్రభాతవార్త
ఈనెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉరవకొండ పర్యటన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం జిల్లా కేంద్రం అనంతపురంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం చేపట్టే ఏర్పాట్లను మ్యాప్ ద్వారా మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు. సీఎం ఎక్కడ హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు పరిశీలించాలి, హెలిప్యాడ్ ఎక్కడ ఏర్పాటు చేయాలని, సభ ఎక్కడ పెట్టాలి, ఇతర ఏర్పాట్లు, తదితర అన్ని వివరాలను మంత్రి ఆరా తీశారు. ఈ సమావేశంలో హంద్రీనీవా సుజల స్రవంతి సీఈ నాగరాజు, ఎస్ఈ రాజాస్వరూప్‌కుమార్, ఆర్డీవో ఎస్ఆర్బీఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్‌తో చర్చిస్తున్న దృశ్యం

# పారదర్శక విచారణతో సమస్యలు పరిష్కరించండి - జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

శ్రీ సత్య సాయి జిల్లా, మే 5, ప్రభాతవార్త ప్రతినిధి:
ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌తోపాటు డిఆర్ఓ విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణ రెడ్డి,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్‌కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి 236 అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. ఫిర్యాదులపై క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారినే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, పట్టు పరిశ్రమ శాఖ జిఎం నాగరాజు, పశుసంవర్ధక శాఖ జెడి సుభదాస్, సెరికల్చర్ జెడి.పద్మావతి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఏడి విజయశాంతి భాయ్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యా నవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మో హన్ రావు, సాంఘిక సం క్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసా ద్, గ్రామవార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్‌రెడ్డి, డిఎం అండ్‌హెచ్ఓ, ఫిరోజ్ బేగం, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధి, ఎస్‌సిపి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్అండ్‌బి ఎస్‌సి ఈ సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్

# గ్రామాలలో అభివృద్ధి కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం.

**భారతదేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి - వైసిపి చీప్ పాలిటిక్స్ ను తిప్పికొట్టేందుకు మేము సిద్ధమే. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.**

రొద్దం. మే 5 ప్రభాతవార్త.
దేశంలోనే ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కార్యకర్తల పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేసి కనివిని ఎరుగని రీతిలో ఒక కోటి 20 లక్షల మందితో తెలుగుదేశం పార్టీలో భాగస్వాములను చేయించిన ఘనత మన యువ నాయకుడు నారా లోకేష్ దేశంలోనే అతిపెద్ద పార్టీగా తెలుగుదేశం పార్టీ అవతరించిందని మంత్రి సవిత ఏం కొత్తపల్లి పర్యటనలో తెలియజేసింది మండల పరిధిలోని ఎం కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పి ఈరన్న సంజీవప్పలు ఇద్దరు గత రెండు నెలల క్రితం బైకు ప్రమాదంలో గాయపడి మృతి చెందడం జరిగింది. ఈరన్న సంజీవప్పలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం చేయించుకోవడంతో వారికి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా రావడంతో వారి ఇంటికి వెళ్లి మంత్రి చెక్కులను అందజేయడం జరిగింది మృతి చెందిన వారి కుటుం బాలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి పిల్లల చదువులకు అయ్యే ఖర్చు ఇస్తామని తెలియజేసింది. ఈ సందర్భంగా మంత్రి సవిత గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసీపీ పార్టీకి 11 సీట్లు వచ్చిన ఇంకా బుద్ధి రాలేదు అని గత పాలకుల తప్పిదమే మనకు రాజధాని లేకుండా పోయిందని రాబోవు రోజుల్లో అమరావతిని నెంబర్ వన్ సిటీగా అవతరించిందని అమరావతి పునః ప్రారంభం సభ చాలా గొప్పగా విజయవంతమైందని ఐదు కోట్ల మంది తెలుగువారి మద్దతు ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి స్ఫూర్తి పొందాలని స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అనటం చాలా సంతోషకరమని వైసిపి నాయకులు ఉనికిని కాపాడుకో వడం కోసం చౌకబారు రాజకీ యాలు చేస్తున్నారని వారిపై మండిపడడం జరిగింది ఈ కార్యక్రమంలోఅధికారులు పోలీస్ సిబ్బంది కూటమి నాయ కులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు


మృతుని భార్యకు చెక్కు అందజేస్తున్న మంత్రి సవిత.

# నేడు ఏపిఈ సెట్ - ప్రతి విద్యార్థి నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**- జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు**

అనంతపురం సిటీ, మే 5 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో జెఎన్‌టియుఏ నిర్వహిస్తున్న ఏపిఈసెట్-2025 పరీక్ష మంగళవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జేఎన్‌టియుఏ విసి, ఏపిఈ సెట్ చైర్మన్ సుదర్శన్ రావు పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ సమావేశ మందిరంలో సోమవారం జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య, పిఆర్ఓ ఓం ప్రకాష్‌తో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి సుదర్శన్ రావు మాట్లా డుతూ.. ఏపిఈ సెట్ 2025 పరీక్షల నిర్వ హణకు 110 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, ఇందులో ఒకటి హైదరాబా ద్‌లో ఏర్పాటు చేశామన్నారు. పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నిబంధనలను పాటించాలన్నారు. ప్రధానంగా ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడదని గుర్తుంచుకోవాలన్నారు. రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2:00 న ఉంచి సాయంత్రం 5:00 వరకు రెండో సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అర గంట ముందుగానే పరీక్ష కేంద్రంలోకి అభ్యర్థులు చేరుకోవాలన్నారు. అదే విధంగా ప్రతి అభ్యర్థి డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తు ఫారం, బ్లూలేదా బ్లాక్ పాయింట్ పెన్ను, ఐడెంటీ కార్డును తీసుకెళ్లాలని ఇందులో ఏ ఒక్కటి లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లరాదని సూచించారు. నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష పూర్తి అయ్యే వరకు ఎట్టిపరిస్థి తుల్లోనూ అభ్యర్థులను బయటకు పంపడం ఉండదని గుర్తించాలన్నారు.


మాట్లాడుతున్న జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు

# ఈనెల 9వ తేదీన అనంతపురం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటణ

**మొదటిపేజి తరువాయి...** చేస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలవ వెడల్పు పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం నాలుగైదు స్థలాలను చూశామని, రాగులపాడు, లత్తవరం, ఛాయాపురం గ్రామాలను పరిశీలిస్తున్నామని, ఎక్కడ పనులు జరుగుతుంటే అక్కడ ముఖ్యమంత్రి పర్యటించే అవకాశం ఉంటుందని, ఏ గ్రామంవద్ద అయితే పనులు జరుగుతున్నాయో ఆ గ్రామంలో గ్రామ సభ జరుగుతుందన్నారు. ఆ గ్రామసభలో కేవలం గ్రామస్తులు మాత్రమే పాల్గొంటారని, ఆ గ్రామంలోని మహిళలు, యువకులు, రైతులతో ప్రత్యేకంగా మాట్లాడడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమానికి చాలా తక్కువ సమయం ఉందని, భారతదేశంలో ప్రతిష్టాత్మకంగా హిందూ పేపర్ వారు బెంగళూరులో ఒక కాంక్లేవ్ ఏర్పాటు చేశారని, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి ఆ కాంక్లేవ్ మొదలవుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఈనెల 9వ తేదీన 11 గంటల నుంచి 1 గంట వరకు కేవలం రెండు గంటలు మాత్రమే కొనసాగే పరిస్థితి ఉంటుందన్నారు. వస్తూ వస్తూ ఏరియల్ వ్యూ లోనే కాలువ పనులను సీఎం చూసుకుంటూ రావడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూడా మళ్లీ ఇక్కడ జరుగుతున్న పనులన్నీ చూసిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1 గంటకు తిరిగి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాలను కార్యక్రమం ఫైనలైజ్ అయిన తర్వాత తెలియజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు ఉరవకొండ పట్టణం, చిన్నముష్టూరు గ్రామం పరిధిలోని 192 కిలోమీటర్ వద్ద కాలువ వెడల్పు పనులను మంత్రి పరిశీలించారు. మిషనరీ పనులు ఎక్కడెక్కడ జరుగుతున్నాయి అంటూ అధికారులతో మంత్రి ఆరా తీశారు. కాలువ వెడల్పు చేస్తే ఎలా ఉంటుందో తెలిసేలా పనులు చేపట్టాలని, పనులు చేయకముందు ఎలా ఉంటుంది, చేసిన తర్వాత ఎలా ఉంటుంది అనేది తెలిపేలా పనులు ఉండాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం వద్దనున్న హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులను జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి మంత్రి పరిశీలించారు.

# సువర్ణ వాసవి సేవలో బాలయ్య దంపతులు

హిందూపురం టౌన్ మే 5 ప్రభాతవార్త
ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నూతనంగా రెండున్నర కిలోల సువర్ణ వాసవి మాత విగ్రహం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, సతీమణి వసుంధర దేవి సోమవారం ఉదయం ఆలయానికి వెళ్లి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి మంగళహారతులు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి రవీంద్రుడు మొదలగు వారు బాలయ్య దంపతులను ఘనంగా సత్కరించారు.


హారతిస్తున్న బాలయ్య దంపతులు